క్లుప్తంగా

కంటి శస్త్ర చికిత్సలకు తరలింపు



శస్త్ర చికిత్సలు చేయించుకునేందుకు పయనమైన వృద్ధులు

జామి: జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో భాగంగా జామి,అలమండ పీహెచ్‌సీ పరిధిలో ఇటీవల నిర్వహించిన నేత్ర వైద్యశిబిరాల్లో సుమారు 40 మందిని కంటి శస్త్రచికిత్సలకు వైద్యులు ఎంపిక చేశారు. వీరికి ఉచితంగా ఆపరేషన్లు చేయించేందుకు ప్రత్యేక బస్సు ద్వారా జామి పీహెచ్‌సీ నుంచి విశా ఖపట్నం లోని శంకర్‌ఫౌండేషన్ ఆస్పత్రికి బుధవారం తరలించారు. జామి పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.అనిల్‌ప్రేమ్‌కుమార్, ఆప్తాలమిక్ అనుపమ, క్యాంపు కో–ఆర్డినేటర్ జవహర్ తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కుల పంపిణీ



బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేస్తున్న పాలకేంద్రం అధ్యక్షుడు, డైరెక్టర్లు

వేపాడ: వావిలపాడు గ్రామంలో విశాఖ డెయిరీ పాలసేకరణ కేంద్రం–2కు పాలుపోసే ముగ్గురు పాడిరైతులు మృతి చెందడంతో వారి కుటుం బాలకు విశాఖ డెయిరీ బీమా మంజూరు చేసింది. పాడిరైతులు గొల్లి అప్పలనాయుడు, బూడి తమ్మినాయుడు, భూమిరెడ్డి ముత్యాలునాయుడు కుటుంబాలకు రూ. 15,000 చొప్పున చెక్కులను పాలసేకరణ కేంద్రం–2 అధ్యక్షుడు బూడి శ్రీను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో పాలకేంద్రం డైరెక్టర్లు బీల సతీష్, కర్రి త్రినాథ్, కార్యదర్శి బూడి వెంకటరావు వార్డుమెంబర్లు చిన్నబాబు,సింహాద్రి అప్పడు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

పదివేల మందికి వైద్య పరీక్షలు



ఎంపీపీ ప్రమీల

గుర్ల: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మండలంలోని 24 సచివాలయాల పరిధిలో 10,978 మందికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశామని ఎంపీపీ పొట్నూరు ప్రమీల తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆమె బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నేత్ర సమస్యలతో బాధపడుతున్న 2వేల మందికి కంటి పరీక్షలు చేసి వారికి కళ్లద్దాలు అందించామని చెప్పారు. ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైద్యాధికారులకు, సచివాలయ సిబ్బందికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

సోషల్ ఆడిట్‌పై గ్రామసభ



ఉపాధి పనుల వివరాలు వెల్లడిస్తున్న ఆడిట్ సిబ్బంది

మెరకముడిదాం: భైరిపురం గ్రామంలో 2022–23 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీనిధులతో చేపట్టిన పనులపై కొన్నిరోజులుగా ఆడి ట్ బృందం సామాజిక తనిఖీ నిర్వహించింది. తనిఖీలు పూర్తయిన నేపథ్యంలో గ్రామంలో డీఆర్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం గ్రామసభ నిర్వ హించారు. ఆడిట్ బృంద సభ్యులు మాట్లాడుతూ రూ.1.06 కోట్లతో చేపట్టిన 81 పనులను, రూ.31 లక్షలతో పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఏడు పనులను పరిశీలించామని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం పంపిణీ చేస్తున్న సామాజిక పింఛన్లపై కూడా తనిఖీ చేశామని తెలిపారు. సర్పంచ్ పప్పల విజయ, వైఎస్సార్‌సీపీ నాయకులు పప్పల జ్ఞానేశ్వరరావు, కందులమల్లికార్జునరావు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకు మనప్రభుత్వం'

మెరకముడిదాం: మండల కేంద్రం మెరకముడిదాంలో గురువారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎం.రత్నం బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జిశ్రీనివాసరావు పాల్గొంటారని పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి మండల, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, సంబంధిత సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

కార్మికుడికి తీవ్రగాయాలు

కొత్తవలస: మండలంలోని కంటకాపల్లి గ్రామం సమీపంలో గల శారద కర్మాగారంలో మంగళవారం జారిపడిన ఓ కార్మికుడు తీవ్ర గాయాల పాలైయాడు. ఈ ఘటనకు సంబంధించి సీఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జార్ఖండ్‌రాష్ట్రానికి చెందిన రాజేష్ మెహతా కొంతకాలంగా శారద మెటల్స్ అండ్ ఎల్లాయిస్ కార్మాగారంలో పని చేస్తున్నాడు. మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో వేస్ట్‌మెటీరియల్ స్టోర్ సమీపంలో పనిచేస్తుండగా పడిపోవడంతో తీవ్రగాయాలయ్యాయి. దీంతో కర్మాగారం సిబ్బంది అప్రమత్తమై విశాఖపట్నంలో గల ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కార్మికుడి పరిస్థితి విషమంగా ఉంది. కర్మాగారం ప్రతినిధి శంకరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మూగజీవాలకు ఆరోగ్య రక్ష

- డిసెంబర్ నుంచి జగనన్న పశు ఆరోగ్య సురక్ష
- రాష్ట్రంలో మూడు జిల్లాల్లో పైలట్ క్యాంపులు
- గైనిక్, సర్జికల్ చికిత్సలతో పాటు రక్త పరీక్షలు
- మూగ జీవాలకు యానిమల్ హెల్త్ కార్డులు



జిల్లాలో పాడి సంపద ఇలా..

ఆవులు	: 3.70 లక్షలు
గేదెలు	: 97 వేలు
గొర్రెలు	: 4.50 లక్షలు
మేకలు	: 1.50 లక్షలు

చీపురుపల్లి: ప్రజారోగ్యంతోపాటు పశుఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. పాడిసంపద అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటోంది. ఆర్‌బీకేలలో పశు సహాయకులను నియమించి సకాలంలో వైద్యసేవలు అందిస్తోంది. ఆడదూడల అభివృద్ధికి కృత్రిమ వ్యాక్సిన్లను, అత్యవసర వైద్యం కోసం సంచార పశువైద్యశాలలను అందుబాటులోకి తెచ్చింది. తాజాగా పశువులకు గైనిక్, శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు డిసెంబర్ 1 నుంచి 'జగనన్న పశు ఆరోగ్య సురక్షను' అమలుచేసేందుకు రంగం సిద్ధం చేసింది. మూగజీవాలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తోంది. ఇందులో భాగంగా తొలుత విజయనగరం, చిత్తూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో ఈ నెల 10న పైలట్ క్యాంప్‌లు నిర్వహించాలని నిర్ణయించింది. శిబిరాలు వల్ల పాడిరైతులకు కలిగే ప్రయోజనాలు, పశువులకు అందిన వైద్యం, లోటుపాట్లు, సమకూర్చాల్సిన సదుపాయాలు గుర్తించి వచ్చేనెల 1 నుంచి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న పశు ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహించనుంది.

యానిమల్ హెల్త్ కార్డులు

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం తరహాలో సాధారణ ప్రజలకు హెల్త్ కార్డులు ఇచ్చిన మాదిరిగానే జగనన్న పశు ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మూగజీవాలకు కూడా యానిమల్ హెల్త్ కార్డులను పశువైద్యులు జారీచేస్తారు. డిసెంబర్ 1 నుంచి 31 వరకు ప్రతి మండలంలో నాలుగైదు పశువైద్య శిబిరాలు నిర్వహిస్తారు. ఆ వైద్య శిబిరాలు నిర్వహణకు ముందే గ్రామాల్లో ఉండే విలేజ్ వెటర్నరీ సిబ్బంది ఆరోగ్య సమస్యలతో ఉన్న మూగ జీవాలను గుర్తించి హెల్త్ కార్డులు మంజూరు చేస్తారు. పాడి రైతులు ఆ హెల్త్ కార్డులు, మూగ జీవాలను తీసుకుని వైద్య శిబిరానికి హాజరుకావాల్సి ఉంటుంది.

అన్ని రకాల వైద్య పరీక్షలు

జగనన్న పశుఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మూగ జీవాలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రధానంగా గైనిక్, సర్జికల్ విభాగాలతో బాటు రక్త పరీక్షలు నిర్వహిస్తారు. వెటర్నరీ విశ్వవిద్యాలయాలు నుంచి వైద్యనిపుణులు, ప్రొఫెసర్లు వైద్య శిబిరాలకు హాజరవుతారు. అదే వైద్య శిబిరాలు ప్రాంగణంలో అధునాతన ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తారు.



విలేకరులతో మాట్లాడుతున్న పశుసంవర్థక శాఖ జేడీ విశ్వేశ్వరరావు, తదితరులు

10న పేరిపిలో మెగా పశు వైద్యశిబిరం

- వ్యవసాయశాఖ జేడీ విశ్వేశ్వరరావు

పాడి పశువుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, అందులో భాగంగానే పైలట్ క్యాంప్‌లో భాగంగా ఈ నెల 10న చీపురుపల్లి మండలంలోని పేరిపిలో మెగా పశు వైద్య శిబిరాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు వ్యవసాయశాఖ జేడీ విశ్వేశ్వరరావు తెలిపారు. చీపురుపల్లిలోని పశుసంవర్థక శాఖ ఏడీ కార్యాలయంలో విలేకరులతో బుధవారం మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు జిల్లాల్లో పైలట్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. పేరిపిలో నిర్వహించే శిబిరంలో గైనిక్, జనరల్, సర్జికల్ విభాగాల్లో పశువులకు చికిత్స అందిస్తామని చెప్పారు. డయాగ్నొస్టిక్ ల్యాబ్ ఏర్పాటుచేసి ఉచితంగా మందులు అందజేస్తామని చెప్పారు. జిల్లాలోని పాడిరైతులందరూ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే పేరిపి గ్రామంలోని పశువుల నుంచి 435 రక్త నమూనాలు సేకరించి విజయనగరంలోని ల్యాబ్‌కు పంపించామన్నారు. గైనిక్, మందగుది, బొద్దువాపు, హెర్నియా, పస్ తదితర సమస్యలకు శిబిరంలో వైద్యం అందిస్తామని తెలిపారు. పశు అత్యవసర అంబులెన్స్‌లు అందుబాటులోకి తేవడం పశుసంవర్థక శాఖ చరిత్రలో గొప్పవిషయంగా పేర్కొన్నారు. కేవలం 1962 నంబర్‌కు ఉచిత కాల్ ద్వారా సేవలన్నీ అందుతాయని స్పష్టంచేశారు. ఆర్‌బీకేలలో ఏహెచ్‌ఏల నియామకంతో పశువైద్యం ప్రజలకు చేరువైందన్నారు. ట్రిపుల్‌ఎస్ విధానంలో ఆడదూడల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పాడి రైతులకు 75 శాతం రాయితీపై పశుగ్రాస విత్తనాలు, 40 శాతం రాయితీపై గడ్డి కత్తిరించే యంత్రాలను అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో డీడీ వై.వి.రమణ, ఏడీ శారద, పశు వైద్యులు జయంత్, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న మాజీ ఎంపీ ఝాన్సీ

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని నలుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి విజయనగరంలోని తన నివాసం లో బుధవారం అందజేశారు.తాటిగూడ, వెదుళ్లవలస గ్రామాలకు చెందిన నలుగురు అనారోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స తీసుకుని సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. తాటిగూడ గ్రామానికి చెందిన గంట్యాడ సత్యంకు రూ.50వేలు, అదే గ్రామానికి చెందిన తీడ కౌముది కి రూ.1,40 లక్షలు, వెదుళ్లవలసకి చెందిన తోటపల్లి సాయికి రూ.48 వేలు, ముల్లు ఆది నారాయణకు రూ.32 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరయ్యాయి. జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వర రావు, వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములనా యుడు, సర్పంచ్ గుడివాడ తమ్మినాయు డు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎడ్ల అప్పారావు తదితరులు పాల్గొ న్నారు.

పల్లె నిద్రను విజయవంతం చేయండి



ఎస్.కోటలో వైఎస్సార్‌సీపీ నాయకులకు దిశానిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

- నేటి నుంచి 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం
- నాయకులతో సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే కడుబండి



ఎల్. కోట, కొత్తవలస మండలాల నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

శృంగవరపుకోట/కొత్తవలస: వైఎస్సార్‌సీపీ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి'లో భాగంగా చేపట్టనున్న పల్లె నిద్ర కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. ఎస్.కోటలోని తన క్యాంపు ఆఫీస్‌లో ఎస్.కోట, వేపాడ మండలాల నాయకులు, కొత్తవలస మండలంలోని అర్ధన్నపాలెం సమీపంలోని క్యాంపు ఆఫీస్‌లో ఎల్. కోట, కొత్తవలస మండలాల నాయకులతో బుధవారం సన్నాహక స మావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకో సచివాలయం పరిధిలో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయా సచివాలయాల పరిధి లో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని, చేపట్టిన అభివృద్ధిని వివరించాలని సూచించారు. సాయంత్రం గ్రామపెద్దల సమక్షంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించాలని చెప్పారు. అనంతరం మండల నాయ కులు రాత్రి పల్లెనిద్ర చేయాలని తెలిపారు. మర్నాడు ఉదయం గృహసారథులు, వలంటీర్లు, నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి 2014 నాటి టీడీపీ మేనిఫెస్టో, 2019 నాటి వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలు చదివి వినిపించాని, టీడీపీ, వైఎస్సార్‌సీపీ పాలనలో తేడాలు చెప్పా ల ని పేర్కొన్నారు. గురువారం ఎస్.కోట సచివాలయం –1 పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే ప్రకటించారు. వేపాడ ఎంపీపీ సత్యవంతుడు, వైస్ ఎంపీపీలు ఎస్.ఈశ్వరరావు, పినిశెట్టి వెంకటరమణ, ఎల్.కోట, కొత్తవలస జెడ్పీటీసీలు తూర్పాటి వరలక్ష్మి, నెక్కల శ్రీదేవి, ఎంపీపీలు నీలంశెట్టి గోపెమ్మ, గేదెల శ్రీనివాసరావు, ఎల్.కోట మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ, ఎల్.కోట జేసీఎస్ కన్వీనర్ యడ్ల కిశోర్, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన



మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీడీఓ గిరిబాల

చీపురుపల్లి: నాలుగున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సచివాలయాల పరిధిలో నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ గిరిబాల కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లతో బుధవారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం 3 గంటలకు చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధి సచివాలయం–1 ఆవరణలో సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. రోజుకో సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల ప్రచార బోర్డులు ఏర్పాటు చేసి వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్ సువ్వాడ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు రాకపోకలకు అంతరాయం

గజపతినగరం: మండలంలో గుడివాడ పంచాయతీ పరిధిలోని కొత్తరోడ్డు వద్ద రైల్వే ట్రాక్‌తో పాటు రైల్వేగేటు మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో అక్కడి రోడ్డు మార్గం లో వాహనాల రాకపోకలకు గురువారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు అంతరాయం కలగనుందని గజపతినగరం రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజినీర్ కె.గంగాద్రి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏడాదికి ఒకసారి రైల్వే ట్రాక్‌తో పాటు రైల్వే గేటు పునరుద్ధరణ పనులు చేపడతామని పేర్కొన్నారు. మెంటాడ, గజపతినగరం మండలాలకు చెందిన గ్రామీణ ప్రాంత ప్రజలు, ప్రయాణికులు సహకరించాలని కోరారు.

విశాఖ ఉక్కును పరిరక్షించుకుందాం

చీపురుపల్లి: విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రజలందరిపై ఉందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. వెంకటేష్ అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ పేరుతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు అన్ని పాఠశాలలకు వెళ్లి విద్యార్థులను బయటకు పంపించి పాఠశాలలను మూసి వేయించారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అప్పుల పేరుతో ఉక్కు పరిశ్రమను నాశనం చేసేందుకు చూస్తోందన్నారు. 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పడిన ఉక్కు పరిశ్రమను కాపాడుకోవడం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు వంశి, సభ్యులు రమణ, ప్రసాద్, సాయి మేఘన, రూప పాల్గొన్నారు.

బంద్ ప్రశాంతం

జామి: విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి ఎం.హర్ష ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాలలను మూసివేయించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా బడ్జెట్ ఆమోదం



బడ్జెట్‌ను సభ్యులకు చదవి వినిపిస్తున్న మండల పరిషత్ ఏఓ నర్సింహులు

జామి: స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సబ్బవరపు అరుణ అధ్యక్షతన బుధవారం బడ్జెట్ సమావేశం నిర్వహించారు. 2023–24 సంవత్సరం సవరణ బడ్జెట్, 2024–25 అంచనా బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. విద్య,క్రీడలు, తాగునీటి సరఫరా,పారిశుద్ధ్యం, మహిళా శిశుసంక్షేమం,సాంఘిక సంక్షేమం, గ్రామీణ ఉపాధి,రోడ్లు తదితర కార్యక్రమాలకు వ్యయం, రాబడులు తదితర అంశాలను ఏఓ నర్సింహులు సభ్యులకు చదివి వినిపించారు. 2023–24 సంవత్సర బడ్జెట్ ప్రారంభవిలువ రూ.25,40,843, రాబడి రూ.34,72,58,000, ఖర్చులు రూ.34,61,95,500 చూపించారు. 2024–25 అంచనా బడ్జెట్ ప్రారంభ విలువ రూ.36,03,343, రాబడి రూ.38,46,16,027, ఖర్చులు రూ.38,08,15,050, అంత్యవిలువ రూ.74,04,320గా పొందుపరిచారు. వైస్ ఎంపీపీలు గేదెల వెంకటరావు, ఎన్నింటి విజయలక్ష్మి, ఎంపీడీఓ సతీష్, పలువురు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సత్తాచాటిన గొట్లాం విద్యార్థులు



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

బొండపల్లి: రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ సాఫ్ట్ టెన్నిస్ పోటీలకు గొట్లాం ఉన్నత పాఠశాలకు చెందిన 10 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఇన్‌చార్జి హెచ్ఎం పి.శ్రీను బుధవారం తెలిపారు. ఈనెల 8వ తేదీన విజయ నగరంలోని ప్రసన్న స్కూల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు సత్తాచాటారని పేర్కొన్నారు. ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పదిమంది రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని ఆయన చెప్పారు. ఈనెల 9వ తేదీ నుంచి 11వ తేది వరకు తూర్పుగోదా వరి జిల్లా పిఠాపురంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరఫున వీరు ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. విద్యార్థులను పీడీలు యు.సత్యానంద్, ఎల్.వి.రమణ అభినందించారు.

చిన్నారికి రూ.51 వేల సాయం



చిన్నారి ఆర్యాకు నగదు అందజేస్తున్న న్యాయవాది చిట్టిబాబు

శృంగవరపుకోట: తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి స్థానిక న్యాయవాది ఆర్థిక సాయం చేశారు. విజయనగరం పట్టణానికి చెందిన ఆర్యా అనే ఆరేళ్ల బాలిక తలసేమియా వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎస్.కోటకు చెందిన న్యాయవాది గిడుతూరి చిట్టిబాబు సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయాన్ని తన స్నేహితులకు వివరించి వారి సాయాన్ని కోరారు. అతని స్నేహితులు స్పందించి కొంత మొత్తం ఏర్పాటు చేశారు. వారిచ్చిన నగదుకు తాను కొంత మొత్తం జమ చేసి రూ.51 వేలను చిన్నారికి విజయనగరం లో తన కుటుంబ సభ్యుల సమక్షంలో న్యాయవాది బుధవారం అందజేశారు.

డోర్ డెలివరీ సేవలను వినియోగించుకోండి



ర్యాలీ చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

శృంగవరపుకోట: ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించే పార్సిళ్ల డోర్ డెలివరీ సేవలను ప్రజలను వినియోగించుకోవాలని స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ కె.రమేష్ సూచించారు. ఆర్టీ సీ డోర్ డెలివరీ మాసోత్సవాల్లో భాగంగా సుమారు 70 మంది ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి పట్టణంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇళ్లకు, దుకాణాలకు వెళ్లి ఆర్టీసీ పార్సిల్ సర్వీస్‌లో ఉన్న ప్రయోజనాలు, డోర్ డెలివరీ సౌకర్యాలను వివరించారు. 84 నగరాల్లో చుట్టు పక్కల పది కిలోమీటర్ల పరిధి వరకు ఉన్న డోర్‌డెలివరీ సౌకర్యాలను వివరించారు. కార్తీకమాసంలో ప్రత్యేక పంచారామాల ట్రిప్పులు ఉన్నాయని, రాయితీలు ఉన్నాయని వివరిస్తూ ప్రచారం చేశారు.ట్రాఫిక్, గ్యారేజ్, ఆఫీస్, అవుట్ సోర్సింగ్, గ్రౌండ్ బుకింగ్ సిబ్బందిపాల్గొన్నారు.

నేడు 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి'

మెరకముడిదాం: 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని మండల కేంద్రం మెరకముడిదాంలో గురువారం సాయంత్రం నిర్వహించనున్నట్టు రాష్ట్ర క్షత్రియపరిషత్ సభ్యుడు కె.ఎస్. ఆర్.కె.ప్రసాద్ బుధవారం తెలిపారు. జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జిశ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని, మండల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు హాజరుకావాలని కోరారు.

బొండపల్లిలో..

బొండపల్లి: మండల కేంద్రం బొండపల్లిలో గురువారం సాయంత్రం 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీపీ చల్లా చలంనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

దత్తిరాజేరులో..

దత్తిరాజేరు: 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం వద్ద గురువారం సాయంత్రం ప్రారంభించనున్నట్లు మండల జేసీఎస్ కన్వీనర్ మహాదేవ్ ఫణీంద్రుడు బుధవారం తెలిపారు. ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు. జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, ఎంపీడీఓ సుబ్రహ్మ ణ్యం పాల్గొంటారని, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీ టీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరు కావాలని కోరారు.

ప్రభుత్వం వరి రైతును ఆదుకోవాలి

నెల్లిమర్ల: వరి సాగు చేస్తున్న రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండలంలో తెగుళ్ల సోకిన వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వర్షాభావ పరిస్థితుల్లో వరి పంటకు తెగుళ్ల సోకి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధిపై బోర్డుల ప్రదర్శన

కొత్తవలస/లక్కవరపుకోట: నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంపై సచివాలయాల వద్ద గురువారం నుంచి డిజిటల్ బోర్డులను ప్రదర్శించను న్నట్లు కొత్తవలస, లక్కవరపుకోట మండలాల ఎంపీడీఓలు వై.పద్మజ, కె.రూపేష్ బుధవారం వేర్వేరుగా ప్రకటనల్లో తెలిపారు. షెడ్యూల్ ప్రకారం సచివాలయాల వద్ద మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత కార్యక్రమం షెడ్యూల్‌ను వారు విడుదల చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే, మండల,స్థానిక ప్రజాప్రతినిధులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

కొత్తవలస మండలంలో..

9వ తేదిన కొత్తవలస సచివాలయం–1లో, 10 కొత్తవలస సచివాలయం–3, 14న కొత్తవలస సచివాలయం–4, 15న రెల్లి గ్రామంలో, 16న తుమ్మికాపల్లి, 17న ఉత్తరాపల్లి, 20న దేవాడ, 21న దేశపాత్రునిపాలెం, 22న గులివిందాడ, 23న కంటకాపల్లి సచివాలయంలో కార్యక్రమం నిర్వహించనున్నారు.

లక్కవరపుకోట మండలంలో..

9న లక్కవరపుకోట సచివాలయం, 10న తలారి, 14న ఖాసాపేట, 15న కొట్యాడ, 16న రంగరాయపురం, 17న సీతారామపురం, 20న గొల్జాం, 21న జమ్మాదేవిపేట, 22న మల్లివీడు, 23న గంగుబూడి సచివాలయంలో కార్యక్రమం నిర్వహించనున్నారు.